# మ్యాజిక్ మ్యాజిక్





జనవిజ్ఞాన వేదిక

# మనలో మనం

ఇంద్రజాలం కొందరికి కళ

కొందరికి బ్రతుకు తెరువు

కొందరికి జనాన్ని మోసగించేందుకు ఆయుధం

కొందరికి కేవలం వినోదం.

కొద్దిమందికి మాత్రం అది జనాన్ని మేల్కొల్పే మాధ్యమం.

ఈ అపురూపమైన విద్య ఇలా ఒక్కొక్కర్ని ఒక్కోరకంగా అలరిస్తోంది. పోషిస్తోంది. రాజస్థానాల నుంచి టవున్ హాళ్ళదాకా; బాబా ఆశ్రమాల నుండి పల్లెసీమల దాకా సాగిన ప్రస్థానంలో పాపం ఇంద్రజాలం కొందరి చేతిలో బందీ అయింది కూడా.

ఒకరోజు మనిషి రెండు రాళ్ళ రాపిడిలో నిప్పు పుడితే భయభ్రాంతుడయ్యాడు. అసలు రహస్యం తెలిశాక ఆ నిప్పునే స్వాధీనం చేసుకున్నాడు. చరిత్రను మలుపు తిప్పాడు.

అంతుపట్టే దాకా, పసిగట్టగలిగే దాకా ప్రకృతిలోని ప్రతీదీ రహస్యమే. ఆ గమ్యాలన్నీ మనిషికి అతీతాలుగా గోచరిస్తాయి. భయం, భక్తి, అక్కడే అతన్ని పెనవేసుకొంటాయి. కొంతకాలం అతని కాళ్ళకు బంధాలు వేసాయి.

రహస్యం ఏదో ఒక రోజు బట్టబయలుగాక తప్పదు. అంతర్గత రహస్యం అర్థం గాక తప్పదు. అనుభవమే మనిషికి ఆ శక్తినిస్తుంది. ఆ ప్రకృతి రహస్యం ప్రజలందరికీ

అర్థమైతే అది అవసరాలను తీర్చేందుకుపరిస్తుంది. కొందరికే తెలిస్తే. వాళ్ళు దాన్ని అందరిలోకి వెళ్ళడానికి అడ్డుపడితే అది ఆ కొందరి ప్రయోజనాలకే ఉపయోగపడుతుంది. వాళ్ళ చేతిలో ఆయుధంగా మారుతుంది.

సైన్స్ ఏ కొందరికో ఆయుధం కాకూడదు. అందరికీ అవసరం కావాలి. అర్థం కావాలి. అందుబాటులోకి రావాలి. ఇదే జన విజ్ఞాన వేదిక లాంటి ప్రజా సైన్సు ఉద్యమ సంస్థల లక్ష్యం.

శాస్త్ర రహస్యాల గుట్టు విప్పేందుకు, శాస్త్ర జ్ఞానాన్ని ప్రజాపరం చేసేందుకు ప్రజా సైన్సు ఉద్యమం ఎన్నో ప్రక్రియలు వెతుక్కొంది. ఎక్కడినుంచో గాదు సమాజ గర్భం నుంచే, మన జీవితం నుంచే మార్గాలు వెతుక్కొంది.

ఆ ప్రక్రియలో మ్యాజిక్ ఒకటి.

మన సమాజంలో కళలు వ్యాపార వస్తువులయ్యాక అవి ఖరీదైపొయ్యాయి. కొద్దిమంది 'ప్రతిభావంతుల' సొత్తయిపొయ్యాయి.

కళ ప్రజల కోసమైతే అందులోని ఖరీదు తగ్గాలి. అది సామాన్యుల చేతిలోకి రావాలి. అప్పుడు కళాకారులు నేల ఈనినట్లు వస్తారు. అప్పుడు కళ ప్రజలదవుతుంది. ప్రజలు దానికి బ్రహ్మరథం పడతారు.

ఇప్పుడు మ్యాజిక్ సైతం అలాగే కావాలని జన విజ్ఞాన వేదిక కోరిక. జనంలో దీన్ని పడేయాలనుకొంటే దీని ఖరీదు తగ్గాలి. అతి తక్కువ వ్యయంతోనో, అసలు ఏ ఖర్చు లేకుండానో దీన్ని చేసే రోజు రావాలి. ఆర్భాటాలు హంగులూ అంతరించిపోవాలి. సూటితనం రావాలి. అప్పుడు అయిదో తరగతి పిల్లవాడూ ఇంద్రజాలికుడే. అరవైయేళ్ళ ముసలమ్మా ఇంద్రజాలకురాలే.

ఇదీ జన విజ్ఞాన వేదిక లక్ష్యం.

మనం ప్రదర్శకులం గాదు. మన ప్రదర్శన కేవలం అటెన్షన్ కోసమే. ఆసక్తి కోసమే. మనం మ్యాజిక్ గట్టురట్టు చేసేవాళ్ళం కూడా. అందులోని విజ్ఞానం నిత్య జీవితానికి అన్వయించుకొమ్మని చెప్పేవాళ్ళం.

మనం రహస్యం చెప్పేవాళ్ళమే గాదు. ఆ రహస్యం ప్రజల చేతుల్లో పెట్టేవాళ్ళం కూడా. అందుకే మన ప్రదర్శన చూచిన వాళ్ళంతా మ్యాజిక్ చెయ్యాలి. నేర్చుకోవాలి. దాని స్వంతం చేసుకోవాలి.

పిల్లలు విజ్ఞానాన్ని ఒక వినోదంగా అందుకోవాలి. వింటూ నేర్చుకోవడం, చూస్తూ నేర్చుకోవడం ఒకనాటివి. వీటికి కాలం చెల్లాలి. ఇప్పుడు ఆడుతూ, పాడుతూ నేర్చుకోవాలి. చేస్తూ నేర్చుకోవాలి. ఈ 'చదువుల మర్మం' మన మ్యాజిక్‌లో ఉంది. దీన్ని మనం గుర్తించాలి.

చాలా ప్రదర్శనాంశాల్లో విజ్ఞానశాస్త్రం దాగి వుంది. విద్యార్థులకైనా, పెద్దలకైనా ఈ సైన్సును మనం విడమరచి చెప్పాలి. సైన్సు శక్తిని అవగతం చెయ్యాలి. అవగతం కానంతవరకూ రహస్యంగా వున్నంతవరకూ ఎంత భయాన్నీ భ్రాంతినీ కల్గించాయో అవగతం అయ్యాక "ఇవన్నీ తెలిసేంత వరకే. అందుకే తెలుసుకొనేందుకు ప్రయత్నిద్దాం. తొందరపడకుండా వేచి చూద్దాం" అనే ధోరణిని ప్రబలంగా కల్గించాలి. అప్పుడే మనం ఫలితం సాధించిన వాళ్ళమవుతాం.

ప్రజల సమస్యల్ని మ్యాజిక్‌లో మేళవించి చెప్పడం కూడా మనం నేర్చుకోవాలి. దీనికోసం మనం కొంచెం 'మాటలు' నేర్చుకోవాలి. సమస్యల్ని అధ్యయనం చెయ్యాలి. మంచినీళ్ళు, నీళ్ళ విరోచనాలు, టీకాలు లాంటి ఆరోగ్య విషయాల నుంచి ఆర్థిక సమస్యల దాకా మ్యాజిక్‌తో మనం మేళవించవచ్చు.

ఒకర్ని తిట్టడానికి, ఎత్తిపొడవడానికి ప్రాధాన్యం మనం ఇవ్వగూడదు. మనం ఎంత 'ఘాటు'గా చెపితే అంత తలకెక్కుతుందను కోవడం భ్రమ. మన మ్యాజిక్‌లో 'అసలు రహస్యం బట్టబయలు కావాలి. మనం సూక్ష్మంగా మోసాన్ని బయటపెట్టాలి. అతనికా ఆలోచించే శక్తి లేదనుకొంటే మనం జనాన్ని అర్థం చేసుకోవడం లేదని అర్థం! గాయపరచకుండా తెలియజెప్పడం, వివేచనతో మార్చడం, అదొక పరిణామ క్రమమని గుర్తించడం మనకెంతైనా అవసరం.

మ్యాజిక్ కేవలం 'వినోదం'గా మార్చడం కూడా తగనిపని. మనం పగటి వేషగాళ్ళం కాదు కదా! మనకో పరమార్థం వుంది గదా!

మనం దీన్నొక ప్రజా ఉద్యమంగా మార్చాలి. షోకేసు బొమ్మ వ్యవహారంగా ఉంచగూడదు. వేలమంది బుల్లి మెజీషియన్లు పుట్టుకొని రావాలి. ఇళ్ళలో, స్కూళ్ళలో అమ్మమ్మల దగ్గరా, తమ్ముళ్ళ దగ్గరా వాళ్ళు 'ప్రదర్శన' లివ్వాలి. ఆటల్లో ఇది భాగం కావాలి.

ప్రజా ఉద్యమంగా మారినపుడు ఏ కళైనా కొత్త పుంతలు తొక్కుతుంది. కొత్త ప్రక్రియలు పుట్టుకొస్తాయి. అలా మ్యాజిక్‌లో వేల అంశాలు పుట్టుకొని రావాలి. అప్పుడు అనేక భ్రమలు, భయాలు అవే తొలగిపోతాయి. మోసగాళ్ళు కనుమరుగైపోతారు. అప్పుడే ఆ కళకు మనం 'జీవం' పోసిన వాళ్ళమవుతాం.

**జన విజ్ఞాన వేదిక**

# గుర్తుంచుకోండి, మరచిపోకండి

## మ్యాజిక్ రహస్యాలు

మ్యాజిక్ చెయ్యాలన్నా, మ్యాజిక్ లోని రహస్యం తెలియాలన్నా నాలుగు అంశాలు ఆధారాలని మనం మరచిపోగూడదు. అవి...

**1. హస్తలాఘవం**
(Slight of Hand)

**2. దాచివుండే చోటు**
(Hidden place)

**3. సహాయకుని సహాయం**
(Assistant's Help)

**4. విజ్ఞానశాస్త్ర సూత్రం**
(Science Principle)
కొన్ని ప్రదర్శనల్లో ఇవన్నీ వుండొచ్చు.

కొన్నిట్లో కొన్ని మాత్రమే వుండచ్చు.

సరేనా ?

ఇక పసిగట్టండి చూద్దాం!

స్వంతంగా ప్రారంభించండి!!

* మెజీషియన్ నవ్వుతూ, క్రమశిక్షణ గలవాడై వేదికపై హుందాగా ప్రవర్తించాలి.

* ప్రేక్షకుల విమర్శలను హుందాగా స్వీకరిస్తూ చిరునవ్వుతో సమాధానం ఇవ్వాలి.

* మెజీషియన్ ఎవ్వరినీ వ్యక్తిగతంగా విమర్శించరాదు.

* బాగా సాధన చేసిన అంశాలనే ప్రదర్శించాలి.

* అవసరమైన అంశాలకంటే కొన్ని ఎక్కువగా చేసేందుకు తగిన సామాగ్రితో సిద్ధపడి వుండాలి.

* నిత్యం నూతన అంశాలను నేర్చుకుంటూ, అధ్యయనం చేస్తూ, సాధన చేస్తూ ప్రతిభను పెంచుకోవాలి.

* ప్రదర్శనలో పొరబాట్లు జరిగితే సమయస్ఫూర్తితో సవరించుకోవాలి.

* మూఢనమ్మకాలను ఖండిస్తూ, ప్రదర్శనల్లోని సైన్సును అర్థమయ్యేలా వివరించాలి.

# అయస్కాంత హస్తము

**ప్రదర్శన :** బల్లమీద రూళ్ళకర్ర ఉంటుంది. మెజీషియన్ తన చేతిని అయస్కాంతం వలె మార్చి రూళ్ళ కర్రను ఆకర్షిస్తానని చెబుతాడు. మంత్రములు చదువుతూ కుడి చేతి హస్తాన్ని రూళ్ళకర్ర మీద పెడతాడు. రూళ్ళకర్ర అరచేతికి అతుక్కొని చేతితో పాటు పైకి లేస్తుంది క్రేన్ వలె.

**అంతరంగము :** కుడి చేతి మణికట్టు వద్ద ఎడమచేతితో పట్టుకొని ఉండాలి. రెండుసార్లు ప్రయత్నించినట్లు నటిస్తూ మూడుసారి ఎడమచేతి చూపుడు వ్రేలు రహస్యంగా కుడి అరచేతి క్రిందకు తెచ్చి వాటి మధ్యన రూళ్ళ కర్రను అదిమి పైకి లేపాలి. చూచువారికి ఎడమచేతి చూపుడు వ్రేలు కనిపించకుండా జాగ్రత్తపడాలి.

## అతీంద్రియ శక్తితో అరటిపండును ముక్కలు ముక్కలు చేయడం

**ప్రదర్శన :** నిర్వాహకులు సరిగా సహకరించుట లేదని విసుక్కొంటూ మెజీషియన్ అరటిపండ్లు, టెంకాయ, నిమ్మకాయలు ఏవి అని గద్దిస్తాడు. సారీ ఇదిగోనంటూ ఎవరినో విసుక్కొంటూ ఒక వ్యక్తి సంచి తెచ్చి ఇస్తాడు. మెజీషియన్ కృతజ్ఞతలు తెలుపుతూ రెండు అరటి పండ్లను తీసుకొని జనం వైపు విసిరి దండం పెట్టుకొని ఆశీర్వదించి యివ్వమంటాడు. తన వద్దకు వచ్చి ఉన్న పండ్లను తిరిగి తీసుకొని మంత్రదండంతో తాకుతూ, దూకుడుగా మంత్రాలు వల్లిస్తూ కుంకుమ జల్లి ఒక ప్రేక్షకుడ్ని పిలిచి ఒలిచి తలా ఒక ముక్క ఇవ్వమంటాడు. ఒలిచేసరికి లోపల దానంతట అదే ముక్కలై ఉండటం గమనించి ఆశ్చర్యపోతాడా ప్రేక్షకుడు. ఇంకొక ప్రేక్షకుడ్ని పిలిచి

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Magic+Magic**

* * *